


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం| 31 అక్టోబరు 2025

పేజీలు 8


## వినూత్న సమీక్షకు శ్రీకారం చుట్టిన కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ ఏ.సిరి

- 91 శాఖల అధికారులతో మూడు రోజుల పాటు సమావేశాలు
- తొలిరోజు వ్యవసాయం,ఉద్యాన, మార్కెటింగ్ తదితర శాఖల పై సమీక్ష
- అన్ని శాఖల అధికారులకు ప్రతి శాఖ పై అవగాహన ఉండాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియాల్సిన అవసరం ఉందన్న ఆలోచనతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మూడు రోజుల పాటు జిల్లా అధికారులందరితో వినూత్న సమీక్షా మిగతా 2లో


సమావేశానికి హాజరైన అధికారులు

## ఉల్లి రైతులకు పరిహారం..పరిహాసం

- కనిపించని ఆపన్న హస్తం
- పరిహారం ఇవ్వాల్సింది 2,800 మంది రైతులకు
- అందించి కేవలం 350 మందికే
- ఇవ్వాల్సింది రూ.17 కోట్లు.. ఇచ్చింది రూ.2.11 కోట్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఉల్లి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇంతవరకు అందలేదు. అదొక పరిహాసంగా మారింది. ఉల్లి ధరలు పడిపోయిన రోజున ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని చేసిన ప్రకటన దండగైంది. ప్రభుత్వ ఆపన్న హస్తం ఎక్కడో కనిపించిక వేలాది మంది ఉల్లి రైతులు గగ్గోలు పెడుతున్నారు. 2019లో ప్రకటించిన ఉల్లి రైతులకు పరిహారమే ఇంత వరకు అందలేదని, ఇప్పుడు ప్రకటించిన పరిహారం ఎప్పుడు అందుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ఉల్లి సాగు చేసిన రైతులు కనీస ధరలు కూడా దొరక్క రోడ్డున పడ్డ విషయం తెలిసిందే. ఉల్లి నిల్వలు భారీగా మార్కెట్‌యార్డుకు చేరిన సమయంలో ధరలు లేక, కొనే వ్యాపారులు లేక రైతులు గగ్గోలు పెట్టారు. ఒక్కసారిగా ధరలు పతనమయ్యాయి. ధరలు పడిపోయి ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతును ఆదుకుంటామని ప్రకటించింది. మిగతా 2లో


మార్కెట్‌లో ఉల్లి నిలువ ఉంచిన పడిగాపులు కాస్తున్న ఉల్లి రైతులు (ఫైల్‌ఫోటో)

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనాఆర్ధన్‌రెడ్డి
- నీటమునిగిన పంటలను పరిశీలించిన మంత్రి బిసి
- రైతులను పంట నష్టం పై అడిగి తెలుసుకున్న మంత్రి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మిగతా 2లో


పంటను పరిశీలిస్తున్న మంత్రి బీసీ

## రహదారి విస్తరణకు సహకరించండి

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్
- రహదారి విస్తరణ బాధితులతో మంత్రి టీజీ.భరత్


బాధితుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహధారి విస్తరణకు భూమి, భవనాల యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమీషనర్ విశ్వనాథ్‌తో కలిసి రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకు పెరిగిపోతుందని దానిని తగ్గించేందుకు రహదారి విస్తరణ అవసరం ఉందన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహధారి విస్తరణ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, బాధితులందరు సహకరిస్తే పనులు వేగంగా పూర్తి చేయగలమన్నారు. మొత్తం 180 కిపైగా ఆస్థులు మిగతా 2లో


మార్కెట్లో అమ్మకానికి ఉంచిన వివిధ రకాల కుండలు

## ఆదోనిలో కోడిగుడ్ల దందా..!

- నల్ల బజారులో అంగన్‌వాడీ కోడిగుడ్లు
- పిల్లల్లో లోపిస్తున్న పౌష్టికాహారం
- పట్టించుకోని అధికారులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోనిలో అంగన్‌వాడి కోడిగుడ్ల నల్ల బజారు దందా చాపకింద నీరులా కొనసాగుతుంది. అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర మిగతా 2లో



## కాలపరిమితి దాటినా ..పనులు చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు

నాణ్యతను చూసేందుకు కూడా సమయం ఇవ్వకుండా ఒత్తిడి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని అభివృద్ధి పనుల్లో కాలపరిమితి దాటినా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నగరపాలక అధికారులు నోటీసులు జారీ చేశారు. కార్పొరేషన్ అధికారులు బిల్లులు పెండింగ్ పెట్టారని మంత్రి సమక్షంలో అధికారులపై వాగ్వివాదం చోటు చేసుకుంది. గురువారం నగర పాలక సంస్థ సమావేశంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మిగతా 2లో

# రహదారి విస్తరణకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుత ఉన్న రహదారిని 50అడుగుల వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో 175మీటర్ల వరకు పనులు చేపడుతున్నామని వివరించారు. ఆస్థి కోల్పోయే బాధితులకు ఆస్థి విలువకు నాలుగు రెట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేస్తామన్నారు. భవనాల నష్టం విషయంలో ఆర్‌అండ్‌బి శాఖ తరపున నష్ట పరిహారం అందిస్తామన్నారు. పూర్తిగా ఆస్థి కోల్పోయే వారికి నగర పరిధిలోనే ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. త్వరితగతిన బాధితులు ముందుకొస్తే అందిరికీ ఒకేసారి న్యాయం చేయడానికి వీలవుతుందన్నారు. కాబట్టి అందరూ నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)



ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి జనార్థన్‌రెడ్డి

పరిశీలించారు. మండలంలోని బిజినేముల, చిన్నకొప్పెర్ల, పెద్దకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాలలో మంత్రి బీసీ పర్యటించారు. పంట పొలాల్లోకి దిగి జరిగిన నష్టాన్ని అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి అంచనా వేయాలని, నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్య పడవద్దని బీసీ భరోసా ఇచ్చారు. కుందూ నది పొంగి పొర్లి ప్రవహించడంతో కుందూ తీరం వెంబడి వంకలు పొంగి ప్రవహించడంతో వరి, మొక్కజొన్న, పత్తి, కంది, తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని, తమ ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదికలు అందించాలని అన్నారు. చిన్న కొప్పెర్ల- పెద్దకొప్పెర్ల గ్రామాల మధ్య కైప వాగు పొంగి ప్రవహించడంతో మంత్రి ట్రాక్టర్‌ను నడుపుతూ వాగు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని గుండ్లదుర్తి గ్రామాన్ని కూడా మంత్రి పరిశీలించి దెబ్బతిన్న పంటలను రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో సందర్శించిన అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సంజామల, కోవెలకుంట్ల మండలాలకు చెందిన అధికారులతో పంట నష్టంపై మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సమీక్షించారు. ఆయా గ్రామాలలో నష్టపోయిన పంట నష్టంపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిహారం అందేలా చూస్తామని అన్నారు. మండలంలోని రైతులందరూ ఉన్న పంటలను కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయాధికారులు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల రైతులు, టీడీపీ నాయకులు మనోహర్, నారాయణరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వల్లంపాడు జగదీశ్వరరెడ్డి, గుండ్లదుర్తి పరమేశ్వరరెడ్డి, మండల టీడీపీ యూత్ నాయకులు అమర్ నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, మురళీమోహన్‌రెడ్డి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలపరిమితి దాటినా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)



అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించిన దృశ్యం

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో మంత్రి టీజీ భరత్ పదే పదే నాణ్యత ప్రమాణాలు తప్పని సరిగ పాటించాలని చెబుతున్న ప్పటికీ కొంతమంది కాంట్రాక్టర్లు వాటిని పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా పనుల్లో నాణ్యత లోపించడంతో కమీషనర్ విశ్వనాథ్ తాజాగా 22మంది కాంట్రా క్టర్లకు నోటీసులు జారీ చేశారు. నగరంలో కాలువలు, రోడ్లు పలు అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఇచ్చిన కాలపరిమితి మించినా వాటిని పూర్తి చేయకుండా, నాణ్యతను పరిశీలించకముందే తమకు బిల్లులు కావాలని కాం ట్రాక్టర్లు కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమా చారం. బిల్లులకు సరైన ఆధారాలు సమర్పించకపో వడం, రోడ్లు, కాలువల పనుల్లో ప్రమాణాలు పాటించకపోవడం తో ఆ బిల్లులు నిలిపివేయగా కొంతమంది కాంట్రాక్టర్లు మంత్రి సమక్షంలోనే కమీషనర్‌పై వాగ్వి వాదానికి దిగడం శోచనీయం. ఇటీవల కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించి బిల్లుల ప్రక్రియ చేస్తుండడాన్ని కొందరు ఓర్వలేకపోతున్నారనే చర్చ జరుగుతుంది. అవినీతికి అడ్డుకట్ట వేస్తున్నారని కాంట్రాక్టర్ల ను కమీషనర్‌పై ఉసిగొలుపుతు న్నారనే చర్చ కూడా జరుగుతుంది. అయితే దీనిపైన మంత్రి నాణ్యతకు మద్దతిస్తా రా..కాంట్రాక్టర్లకు మద్దతిస్తారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి స్థలం పరిశీలన

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

మండల పరిధిలోని నల్లమేకలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణానికి గురువారం ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఓ ప్రభాకర్, పిఆర్‌ఏఈ ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు బట్ట సత్యం, రాజశేఖర్‌నాయుడు తదితరులు స్థలాన్ని పరిశీలించారు.

# ఉల్లి రైతులకు పరిహారం..పరిహాసం

(మొదటి పేజీ తరువాయి)

కిలో రూపాయి పలికిన ఉల్లి రైతు కంట కన్నీళ్లు పెట్టించిన నేపథ్యంలో కిలో 12 రూపాయలకు కొంటామని ప్రకటించింది. ఆ మేరకు కొంత మంది రైతుల నుండి ఉల్లిని 12 రూపాయల మేర కొనుగోలు చేసింది. తొలి రోజుల్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లిని రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌యార్డులకు తరలించింది. ఆ తర్వాత కర్నూలు మార్కెట్‌యార్డులోనే కిలో 5 రూపాయలకు విక్రయించింది. కొనుగోలు చేసిన ఉల్లిని ఎక్కడ నిల్వ చేయాలో తెలియని పరిస్థితుల్లో వ్యాపారులు ఎంత మేర ఉల్లిని కొనుగోలు చేస్తే 12 రూపాయలకు తక్కువ పడే మొత్తాన్ని ప్రభుత్వం రైతులకు ఇస్తుందని ప్రకటించారు. ఆ తర్వాత ఉల్లి పండించిన రైతుకు ప్రతి హెక్టారుకు 50వేల రూపాయల పరిహారం ఇస్తామని ప్రకటించారు. అయితే, ఇవన్నీ ఒట్టి మాటలేనని, రైతులకు న్యాయం జరగలేదన్నది స్పష్టం అవుతోంది. జిల్లాలో 2,800 మంది రైతుల నుండి ప్రభుత్వం ఉల్లిని కొనుగోలు చేసింది. ఇందుకు 17 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకు కేవలం 350 మంది రైతులకు 2.11 కోట్ల రూపాయల పరిహారం మాత్రమే అందింది. మిగిలిన వారికి ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తూనే ఉంది. గ్రామీణ బ్యాంకుల విలీనం ఈ పరిస్థితికి కారణమని వ్యవసాయ శాఖ చెబుతోంది. ఎపిజిబి బ్యాంకు విలీనం తర్వాత ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా మారిన నేపథ్యంలో రైతుల్లో ఎక్కువ మందికి ఇక్కడే ఖాతాలున్నాయని, ఖాతా నెంబర్లు మారిన నేపథ్యంలో రైతులు కొత్త ఖాతా నెంబర్లను తమకు ఇస్తే ఆయా మొత్తాలను బ్యాంకు ఖాతాల్లో వేస్తామని వ్యవసాయశాఖ చెబుతోంది. కానీ, అసలు విషయం ఇది కాదని, ప్రభుత్వం నుండి సొమ్ములు రాకపోవడంతోనే ఆయా రైతులకు పరిహారం అందలేదన్న విమర్శలున్నాయి.

# వినూత్న సమీక్షకు శ్రీకారం చుట్టిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ, మండల కేంద్రాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితు లైన అధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్లినసమయంలో ఏ శాఖద్వారాఏ పనులు జరుగుతున్నాయన్నది అవగాహన ఉండాల న్న ఆలోచనతో అన్ని శాఖలతో అధికారు లతో సమీక్ష చేస్తున్నట్లు ఆమె చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో తొలిరోజు సమీక్ష ప్రారంభమైం ది. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దీన్ని కొనసా గించారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లిన సమయంలో ఆయా శాఖల సమస్యలనుపరిష్కరించాల్సి ఉంటుందని కలెక్టర్ చెప్పారు. గురువారం వ్యవసాయం, ఉద్యాన, మార్కె టింగ్, పశుసంవర్థక, డిఆర్డీఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన శాఖలకు సంబంధించి రైతులకు నష్టం రాకుండా పంటలు సాగు చేసేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఉద్యాన పంటలు ఎక్కువగా సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. ఒకే పంట మీద ఆధారపడకుండా రెండు, మూడు రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహ న కల్పించాలని చెప్పారు. గొర్రెలు, మేకలు, పాడి పశువులు కూడా పెంచుకునేలా ప్రోత్సహించాలని ఆమె చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సఖ్యలను పెంచి రైతుల ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. నాబార్డ్ ద్వారా రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులను వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు పంపించాలన్నా రు. చెక్‌డ్యాములు, మార్కెట్‌యా ర్డుల్లో మౌళిక సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్ తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియో గించుకునేలా చూడాలన్నారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చేనేతలకు ఇచ్చే ముద్రా రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జడ్పీ సిఇఓ నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో కోడిగుడ్ల దందా..!

(మొదటి పేజీ తరువాయి)

నిర్లక్షణ ధోరణికి నిదర్శనమన్నారు. చిన్నారులకు, బాలింతలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లు, నాణ్యత లేని చిన్న సైజు గుడ్లుగా సరఫరా అవుతుండడమే కాకుండా పెరిగిన ధరల నేపథ్యంలో వేలాది గుడ్లు నల్లబజారులో మల్లాయి. కొన్ని ప్రాంతాల్లో ఎంతమాత్రం అవసరం ఉన్నా కూడ మరికొన్ని సెంటర్లలో ఎక్కువ కోడిగుడ్లు మార్కెట్లో అమ్ముతు న్నారు. ఇలా చేయడం వలన పౌష్టికాహారం పిల్లలకు అందకపోతుంది. ఎక్కువ చోట్ల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వానికి ఇచ్చిన కాంట్రాక్టర్లు చిన్న సైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. మరోవైపు సిబ్బంది హాజరు వివరాల్లో తేడాలు చూపుతూ, మిగిలిన గుడ్లను బయటకు అమ్మేస్తున్నారు.

**నల్లబజారులో అంగన్‌వాడి గుడ్లు :** కొన్ని అంగన్‌వాడిల్లో ప్రతి రోజు 50గుడ్లు వద్దన్నా, పిల్లలు, బాలింతలు అన్ని గుడ్లు తీసుకొనే వారు కావడం లేదని, మిగిలిన గుడ్లను సెంటర్ సిబ్బంది మార్కెట్లో ఒకటి రూ.6లకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఆదోని నియోజకవర్గంలో గ్రామీణ, పట్టణ వార్డుల్లో అంగన్వాడి, స్కూలు కలిసి సుమారు 350 సెంటర్లు ఉన్నాయి. ఇందులో 126 పాఠశాలలు కాగా, 224 అంగన్వాడి సెంటర్లుగా గుర్తించారు. సుమారు 9లక్షల గుడ్లు సరఫరా చేస్తున్నట్లు అంఛనా ఉంది. ఇందులో 126 పాఠశాలలు మండల విద్యాధికారి పరిధిలో ఉండగా, 224 అంగన్వాడి సెంటర్లు సిడిపిఓ పరిధిలో కొనసాగుతున్నాయి. వీటితోపాటు ఆరు టన్నుల చిక్కిలు, 1500 బస్తాల బాలింతుల కిట్లు వస్తున్నాయి. బాలింతుల కిట్లలో రాగి పిండి, అటుకులు, చిక్కిలు, ఖర్జూర, మొదలైన వాటిని అందజేస్తున్నారు. వీటి సరఫరా మొత్తాన్ని నాలుగు విభాగాలుగా సెంటర్లకు అందజేసేవిధంగా కాంట్రాక్టర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉంటే ఒక్కొక్క సెంటర్ నుండి సుమారు 60ప్లేట్ల కోడి గుడ్లను నేరుగా తరలిస్తున్నట్లు వినికిడి ఉంది.మార్కెట్లో అమ్మ బడుతున్న గుడ్లపై ప్రభుత్వ ముద్ర ఉందని, గుడ్ల సరఫరా చేసే వాహనాల డ్రైవర్లు కూడ ఇందులో భాగమవుతున్నట్లు బయట పడింది. దీని వలన పిల్లల్లో పౌష్టికాహార లోపం లోపించిన చిన్నారులకు తరుచూ నాణ్యత లేదా, చిన్న సైజు గుడ్లు అందించడంతో పోషక ఆహారం ఉంటుంది. గుడ్ల సరఫరాలో అవినీతి కారణంగా పిల్లలకు అవసరమైన ప్రొటిన్లు, విటమిన్లు, ఖనిజాలున్న ఆహారం అందడం లేద ని సమాచారం.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు :** కొంతమంది అధికారులు ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. కొంతమంది స్థానికులు దీనిపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ధర్యాప్తు ముందుకు వెళ్లడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గుడ్ల సరఫరా గురించి ప్రశ్నించేవారు లేకపోవడమే ఈ నల్లబజారుకు అవినీతి దందాకు పెక్కు పట్టింది. పరిష్కారాల అవశ్యం బాలింతలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వంకు మరింత పర్యావేక్షణ వేగవంతమైన చర్యలు చాలా అవసరం చోటు చేసుకున్న అవినీతిపై స్థానిక ప్రజలు విచారణ కోరుతూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# ఘనంగా భరద్వాజ మాస్టర్ జయంతోత్సవాలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపాన వెలసిన పొలికి వరచితంబర స్వామి సన్నిధిలో రెండు రోజుల పాటు జరిగిన భరద్వాజ మాస్టర్ జయంతోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాట ప్రత్యేక అభిషేకాలు, పూజలు, సామూహిక పారాయణం, సత్సంగ కార్యక్రమాలతో పాటు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**-కార్డులు తీసుకోలేనివారు తొలగిపోతుంది-తహసీల్దార్ శేషఫణి వెల్లడి**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందరికి అందజేయాలని తహసీల్దార్ శేషఫణి పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ చంద్రకళ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నుంచి సచివాలయ వీఆర్వో పరిరక్షణలో రేషన్ డీలర్ల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డులో పంపిణీ జరుగుతున్నాయన్నారు. అయితే కొంతమంది లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు తీసుకోవడం లేదని తీసుకోలేని వారు ఆ రేషన్ కార్డు రద్దు అవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలో ఇప్పటివరకు 9 వేల వరకు స్మార్ట్ కార్డులు పెండింగ్ ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు రేషన్ డీలర్ల తో పాటు సచివాలయ సిబ్బంది కూడా నిమగ్నంలో ఉన్నారన్నారు. ఒకటో తేదీ నుంచి స్మార్ట్ కార్డు ఉన్న వారికే రేషన్ సరుకులు అందుతాయన్నారు. రేషన్ పంపిణీ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల 15వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు సోమల గూడూరు బాషా, సచివాలయ వీఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# 25 ఏళ్ళ తరువాత అంకిరెడ్డి చెరువుకు జల కళ..

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ గాజులపల్లె గ్రామంలో ఉన్న అంకిరెడ్డి చెరువుకు 25 సంవత్సరాల తరువాత జల కళ వచ్చిందని. మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లమల అడవి నుంచి భారీగా వరద నీరు రావడంతో అంకిరెడ్డి చెరువు నిండుకుండలా మారింది. 168 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ అంకిరెడ్డి చెరువుకు నీరు వచ్చి ఈ ఏడాదికి 25 సంవత్సరాలు దాటిందని రైతులు పేర్కొంటున్నారు. నేడు ఇంతటి జల కళ చూడటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ ఏడాది పంటలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు పుష్కలంగా నీరు అందుతుందని, తమ బోర్లల్లో నీటి శాతం పెరుగుతుందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద దాదాపు 570 హెక్టార్ల భూమి సాగులో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ జల కళతో రైతుల్లో ఆనందం నెలకొంది.



నిండుకుండలా అగుపిస్తున్న అంకిరెడ్డి చెరువు

# కోసిగిలో కోటి సంతకాల సేకరణ

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో కోటి సంతకాల సేకరణను వైకాపా నాయకులు కంట్రాక్టర్ నాగరాజు, గానిగి వీరస్వామి, శ్యామ్‌సుందర్‌రాజ్‌దొర, కట్టెలనరసింహులు, బాపూరం అంజినేయులు చేపట్టారు. గురువారం ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మురళీరెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయం అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణచేస్తే పేదవిద్యార్థులకు మెడిసన్‌చేసే అవకాశం తగ్గుతుయన్నారు. ఏ ఒక్క పేదవిద్యార్థి కూడా లక్షల్లో డొనేషన్‌కట్టి ఎంబిబియస్ కోర్సును చేయలేరు.. డాక్టర్లు అయ్యే పరిస్థితి లేదన్నారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో మెడికల్ కాలేజీలను నిర్మిస్తే వాటిని ప్రైవేటీకరణకు కుట్రలు పన్నడం కూటమి ప్రభుత్వం చేయడం దారుణమన్నారు. దానికి వ్యతిరేకంగా 1, 7, 8, 9 వార్డులలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ సంతకాల సేకరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో బూగెని గోవిందు, కామన్‌దొడ్డి వీరేష్, తిమ్మయ్య, వడ్డే ఉలిగయ్య, వేమారెడ్డి, వడ్డే వీరేష్, రాము పాల్గొన్నారు.



సంతకాలు చేపడుతున్న వైకాపా నాయకులు

# భూమి కొలత వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

**-పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం**
**-పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాల ఫిర్యాదు విచారణ చేస్తున్న పోలీసులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గత ఆరేళ్లుగా భూమి కొలతలు చేస్తామంటు వేధిస్తున్నారని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గురువారం సాయంత్రం కొలతలకు రావడంతో వేదింపులు తాళలేక కందనాతి సలామ్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని బాధితుని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో భూ సర్వే జరుగుతుంది. బాధితుడి కుటుంబసభ్యులు అందించిన సమాచారం మేరకు గత కొన్నేళ్ల క్రితం చిన్నమాదన్న కుటుంబసభ్యులకు చెందిన భూమినికందనాతిసలాం కుటుంబ సభ్యులు కొన్నారు. అయితే స్థలం కొన్న దానికంటే ఎక్కువగా ఉందని భూమిని కొలవాలని చిన్నమాదన్న కుటుంబసభ్యులు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఆ వివాదం ఆరేళ్లుగా కొనసాగుతుంది. అయితే గురువారం సాయంత్రం భూమిని చిన్న మాదన్న, పెద్దమాదన్నతో పాటు మరో వ్యక్తి, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు కలసి భూమిని కొలత వేసేందుకు వెళ్లారు. మాకు ముందస్తు సమాచారం లేకుండా భూమి కొలిసేందుకు వచ్చారంటు కందనాతి సలాం అడ్డు పడ్డాడు. అధికారులు, చిన్న మాదన్న కుటుంబసభ్యులు భూమిని కొలిసేందుసమాయత్తం కావడంతోసలాం అడ్డు పడ్డప్పటికి సర్వే పనులు ఆగలేదు. దీంతో చేసేది లేక సలాం పురుగుల మందు తాగాడు. దీన్ని గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం సలాంను ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబసభ్యులు చిన్నమాదన్న కుటుంబసభ్యులపై పిర్యాదు చేశారు. అలాగే రెవెన్యూ, సర్వే కూడ సలాంతో పాటు వారి కుటుంబ సభ్యులు సర్వే పనులకు ఆటంకం కల్పించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల వారి ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కందనాతి సలాం

# యాగంటిలో నాటక ప్రదర్శనలో పోస్టర్లను ఆవిష్కరించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా టి.జి.వి కళాక్షేత్రం కర్నూలు అరుణభారతీ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో యాగంటిలో 5వ తేదీన జంగబోయే పంచరత్నాలు అనే ఉచిత నాటక ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఆవిష్కరించారు. పంచరత్నాలు అనే నాటక ప్రదర్శన నవంబరు 5వ తేదీ రాత్రి 8 గంటలకు ప్రదర్శనలు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులచే పడక సీను శ్రీకృష్ణ తులాభారం , గయోపాఖ్యానం , యుద్ధ సీను, భవాని శీను, సత్యహరిచంద్ర నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటికి సంబంధించిన పోస్టర్లను బి.సి రాజారెడ్డి ఆవిష్కరించారు. యాగంటపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు అమర్నాథ రెడ్డి, భూషన్న, శంకేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, రామశేఖర్, శివుడు, భరతుడు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరు పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సమస్యలను సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా పురమిత్ర యాప్‌ను రూపొందించిందని తెలిపారు. నగరపాలకకు సంబంధించిన 119సేవలను పొంద వచ్చని కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా సులువుగా పురమిత్రలోనే సకల సేవలు పొందవచ్చన్నారు. ఫిర్యాదులను టైప్ రూపంలో లేదా వాయిస్ రూపంలో పంపేందుకు అవకాశం ఉందన్నారు. సమస్యను ఫోటో తీసి జతచేస్తే ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందన్నారు. వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.



కమీషనర్ విశ్వనాథ్

# జయన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** 17వ వార్డు టీడీపీమాజీ కౌన్సిలర్‌బోయ లక్ష్మీ, కాంట్రాక్టర్ జయన్నల కుమారుడు రామాంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి జయన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారుడు మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రామాంజనేయులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నవాడని, చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీవీ

# వరద బాధితులకు అల్పాహారం అందజేత

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:**పట్టణంలోని గాయత్రి నగర్ సమీపంలో తుఫాను భారీ వర్షాలతో నీటిలో మునిగిపోయి నిరాశ్రయులైన 60 మంది కుటుంబాలకు మున్సిపల్ అధికారులు గురువారం అల్పాహార పొట్లాలను అందజేశారు. మున్సిపాలిటీ కమిషనర్ కిషోర్ ఆదేశాల మేరకు ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, సిబ్బంది కృష్ణ, శివారెడ్డి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



## ఎమ్మెల్యే కోట్లను సన్మానించిన మాదారి, మాదాసి కురువ సంఘం సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గురువారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని మాదాసి కురువ, మాదారి కురువ నూతన కార్యవర్గ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ, మాదారి కురువ నూతన కార్యవర్గ సభ్యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోట్లను సన్మానించిన సంఘం సభ్యులు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**డోన్, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని ఎమ్మెల్యే కోట్ల నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.3,75,000ల చెక్కును గురువారం లబ్దిదారుడికి ఎమ్మెల్యే కోట్లజయసూర్యప్రకాశ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.



# మంతెన వెంకటరామరాజు సహకారం మరువలేనిది

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** మంతెన వెంకటరామరాజు సహకారం మరువలేనిదని పేదలకు ఆర్థిక భరోసాను కల్పించడంలో వసుధా ఫౌండేషన్ ముందుంటుందని ఉమ్మడి జిల్లాల వసుధా ఫౌండేషన్ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. వసుధా ఫౌండేషన్ ద్వారా వచ్చిన 30వేల విలువ చేసే చెక్కులను అందజేశారు. కడప జిల్లాకు చెందిన సుజాతకు 10వేల రూపాయల చెక్కును మిగతా వారికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల చెక్కును బనగానపల్లె పట్టణానికి చెందిన అచ్చెన్న, రహమతుల్లా, కొత్తూరూ బిబి, యాగంటిపల్లె మహబూబ్ బిలకు అందజేశారు. ఓవైపు అనారోగ్యం, మరోవైపు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేదరికంతో బాధపడుతున్న వారికి టంగుటూరు శీనయ్య సహకారంతో ఆర్థిక సహాయం కోరగా వసుధా ఫౌండేషన్ సంస్థకు వీరు అర్జీలను పంపించడం జరిగింది. అందుకుగాను వీరికి చెక్కులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగేంద్ర రెడ్డి, టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

సూర్య

శుక్రవారం | 31 అక్టోబరు 2025

# రేపు పేట రామాలయంలో రాముడి విగ్రహం ఆవిష్కరణ



13 అడుగుల రాముడి విగ్రహం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది చైత్రమాసంలో శతాబ్ది ఉత్సవాలు పూర్తి చేసుకున్న పేట మెయిన్ బజార్ శ్రీ రామా లయంలో శతాబ్ది ఉత్సవాలకు గుర్తుగా శ్రీ రాజా రామచంద్రుని 13అడుగుల విగ్రహాన్ని రేపు(నవంబరు 1న) ఆవిష్కరిస్తున్నట్లు శ్రీ రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిల్కూరు నందకిషోర్, కార్పొరేటర్ విఠల్ శెట్టి, ఆలయ ప్రధానార్చకులు మాళిగి హనుమేశాచార్యలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రామచంద్రుని 13అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తయిందని రేపు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్‌ల చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర ప్రజలందరు పాల్గొని రాముని కృపకు పాత్రులవ్వాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాసవి గ్లోబల్ పాఠశాల అధినేత సోమి శెట్టి వెంకట్రామయ్య,అఖిల భారత కరివెన నిత్యాన్నదాన సూత్రం ప్రధాన కార్యదర్శి, సరస్వతి హాస్పిటల్ అధినేత డా. వేణుగోపాల్, శ్రీ లలిత పీఠం వ్యవస్థాపకులు గురుమేడా సుబ్రమణ్యం, మాంటిస్సోరి పాఠశాలల అధినేత రాజశేఖర్, గీతా ప్రచార సంఘం అధ్యక్షులు రమణ పాల్గొంటారన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



డ్రోన్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో మండల పరిధిలోని కొత్తబురుజు గ్రామ రైతులకు ప్రభుత్వం 80శాతం సబ్సిడితో రూ. 10లక్షల విలువైన డ్రోన్‌ను ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అందజేశారు. అనంతరం సంబందిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే కోట్ల డ్రోన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి బి.సి



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణ సమీపంలోని రవ్వలకొండ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. డంపింగ్ యార్డు నిర్వహణను సక్రమంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డుకు వచ్చే వాహనాల రాకపోకలకు సరైన సహదారి ఉండేలా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

# సమాజంలో జరిగే అవినీతిపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సమాజంలో జరిగే అవినీతిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రీజనల్ హెడ్ పి నరసింహరావు, డిప్యూటీ రీజనల్ హెడ్ అనంత కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ రాజశేఖర్‌లు అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆద్వర్యంలో గురువారం నగరంలోని బిర్లా కాంపౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు విజిలెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవినీతి నిర్మూలన అవసరాన్ని చాటిచెప్పడమే ఈ ర్యాలీ ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈర్యాలీద్వారా సంస్థ పారదర్శకత, బాధ్యత,కట్టుబాట్లనువ్యక్తపరిచిందన్నారు.

# ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి బకాయిపడిన రూ. 2700కోట్ల ఆరోగ్యశ్రీ నిధులను తక్షణమే విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు వైద్య సేవలకు కొనసాగించాలని, బకాయి పడ్డ ఆరోగ్యశ్రీ నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం న్యూసిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానుద్దేశించి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్యసేవలు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ పేరుతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు వైద్య సేవలు జరుగుతున్న విషయం ప్రజలందరికి తెలుసునని ఏదైనా పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందవచ్చని ప్రజలు భావించే పరిస్థితి ఉందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు మెరుగైన వైద్యం అందడం లేదని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రజల సొమ్మును ఇష్టం వచ్చినట్లు యధేచ్చగా ఖర్చుపెట్టే ఈ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంద్‌బాబు, రామకృష్ణ, జిల్లా నాయకురాలు అరుణమ్మ, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయి ఉన్న నిధులను విడుదల చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# మార్కెట్ యార్డులో అగ్నిప్రమాదం దురదృష్టకరం..!

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ**



బాధితుడుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ యార్డులో గోనె సంచులు అగ్ని ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరమని, దీనిపైవిచారణ చేస్తామనిఎమ్మెల్యేబీవీ. జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో జరిగిన అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ప్రధాన చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోనె సంచులు నిలువ ఉన్న సమీపంలో విద్యుత్ తీగలు ఎలాంటి లేవని, భాదితుడు మహబూబ్ ఎవరో కక్ష కట్టి ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని దీనిపై విచారణ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితుడుకు న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే సీసీఐ ద్వారా రైతుల పండించిన పత్తి కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, రైతులు సీసీఐ కేంద్రానికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మల్లయ్య, పట్టణ సీఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జేసీ

**-జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు**
**-పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి**
**-జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ మండలంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశా నిర్దేశం చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటలకు నష్టపరిహారం అందించేందుకుచర్యలు తీసుకోవాలనివ్యవసాయ అధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగాపకడ్బందీగా కార్యక్రమాన్నిపూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కానాలలో పంట నష్టాన్ని పరిశీలించిన ఆర్డీవో, మార్కెట్ యార్డు చైర్మెన్



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డు చైర్మెన్ ,ఆర్డీవో

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం కానాల గ్రామంలో ముంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పంటను ఆర్డీవో చల్లా విశ్వనాథ్, మార్కెట్ యార్డు చైర్మెన్ గుట్టుపల్లి హరిబాబులు పరిశీలించారు. గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంట దెబ్బతిన్న విషయం పాఠకులకు విధితమే. కానాలలో పెద్ద ఎత్తున పంట నష్టపోవడంతో చైర్మెన్ హరిబాబు మంత్రి ఫరూక్, కలెక్టర్ గణియా రాజకుమారి దృష్టికి తీసుకొని వెళ్ళారు. గురువారం వారి ఆదేశాల మేరకు ఆర్డీవో విశ్వనాథ్, తహశీల్దార్ శ్రీవాణి, ఎఓ ప్రసాద్‌రావులు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆర్డీవో, చైర్మెన్‌లు ఆదేశించారు. వారు మాట్లాడుతూ నివేదికలను త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి పంపితే రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపం..

**ఎస్ డి ఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** అన్ని దానాల కన్నాఅన్నదానంగొప్పదని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎస్‌డిఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి అన్నారు. గురువారం పట్టణ శివారు లోని ఎస్ ఆర్ బి సి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్ లో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ డి ఆర్ విద్యా సంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ దీర్ఘ కాలం వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారులకుఅయ్యప్ప దీక్షలో రావడం ఈ చిన్నారిలకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే ఈ కార్తీకమాసంలో ప్రతీ రోజు ఒక పూట అన్నదానం చేయడం దైవకార్యంతో సమానమని తెలిపారు. తన చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడంఅదృష్టంగా భావిస్తున్నానని దీర్ఘకాలం వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారులకు ఈ కార్తిక మాసంలో నా వంతుగా ప్రతిరోజు ఒక పూట ఆకలి తీర్చడం సంతోషం గా ఉందని, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ కి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు., హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదల విద్యార్థులలో జీవితాల్లో వెలుగులు నింపిన కొండా రెడ్డి ఈ కార్తీకమాసంలో అయ్యప్ప దీక్షలో ఆర్ బి సి కాలనీలో ఉన్న ఈ పరివర్తన లైఫ్ సెంటర్ నందు ఈ అన్నదాన కార్యక్రమం చేయడం అనేది చాలా విశిష్టత కూడిన విషయమని ఈ కార్తీకమాసం లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమనకు సహాయ సహకారాలు హెల్పింగ్ అండ్ సొసైటీకి అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పంట నష్టపరిహారం అంచనా

**– మండల అధికారులు**

**– దెబ్బతిన్న పంటలపై రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలవండి**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలపై రైతు సేవా కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులను కలవాలని మండల తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, మండల వ్యవసాయాధికారి స్వాతిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులు గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిస్తే వారు పత్యక్షంగా మీ పంటలను పరిశీలించి అక్కడే పంటనష్టం అంచనా వేస్తారని రైతులకు తెలిపారు. పంట నష్ట పరిహారం అంచనా వేసేందుకు నేడే చివరి రోజు అని వారు తెలిపారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూద్దాం..

**– కౌన్సిల్ సమావేశంలో సభ్యుల నినాదం...**
**– నాణ్యతతో ఎస్.ఎస్ ట్యాంకు పనులు చేపట్టాలి.**
**– వేసవిలో నీటి ఏద్దడి రాకుండా జాగ్రత్త పడాలి..**



మాట్లాడుతున్న లోకేశ్వరి,



సమస్యలపై మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఎస్.ఎస్.ట్యాంకు మరమ్మత్తుల పనులను నాణ్యతగా చేపట్టి, నీటి సమస్య తలెత్తకుండా అధికారులు కౌన్సిలర్లు చూడాల్సిన బాధ్యత ఉందని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ సి.హెచ్ లోకేశ్వరి అధ్యక్షతన సమావేశం కొనసాగింది. అజెండా ప్రారంభించగానే కౌన్సిలర్లు సందీప్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ఫయాజ్, బాలాజీలు తాగునీటి సమస్యపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయన్నారు. నాణ్యతగా చేపట్టి డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. లేనిపక్షంలో వేసవి కాలంలో పూర్వ ప్రజలకు నీటి ఏద్దడి తప్పదని అంఛనా వేశారు. అధికారులు అప్రమత్తమై పనులను పూర్తి చేసి ఎల్లెల్సి ద్వారా వచ్చిన నీటిని డిసెంబరు తరువాత ఎస్సీ స్టాండ్‌లో నిల్వ ఉంచాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 45రోజులకు సరిపడే నీళ్లు ఉన్నాయని అధికారులు చెప్పుకొచ్చారు. నీటిని వృధా చేయకుండా పుర ప్రజలుఉపయోగించేలా అధికారులు సూచించాలన్నారు. దీంతో పాటు బోర్లు నీటి ట్యాంకర్ల సరఫరా నిలిపేతపై చర్చ కొనసాగింది. 39అంశాల అజెండాను చదివి వినిపించారు. కౌన్సిలర్లు మెజార్టీ అంశాలను ఆమోదించారు. టెండర్లు దక్కించుకొని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు ప్రతిపాదించారు. ఎందుకు చైర్‌పర్సన్ స్పందిస్తూ, పని చేయని కాంట్రాక్టర్ల లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి తప్పుగా పరిగణిస్తూ, కాంట్రాక్టర్లకు నోటీసులకు జారీ చేయమన్నారు. అప్పటికీ పనిచేయకపోతే అధికారులు లైసెన్సుల నిలుపుదలకు ముం దుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అజెండాలోని 38వ అంశం 52 కాంట్రాక్టు కార్మికుల అంశంపై తీవ్ర చర్చ కొనసాగింది. అధికారుల లెక్కల ప్రకారం అదనపు కార్మికులను తీసుకుంటే వేతనాలు చెల్లించ దంలో బడ్జెట్ సరిపోదని నివేదికలో పేర్కొన్నారు. అయితే అధికారులు చైర్‌పర్సన్ మాత్రం ఏలాగైనా కాంట్రాక్టు పద్దతి ప్రకారం కార్మికులను తీసుకోవాల్సిందేనని అడ్డుపట్టారు. అజెండాలోని అంశంను సవరించి వచ్చే నెల లోపు 52మంది కార్మికులను తీసుకోవాల్సిందిగా చైర్‌పర్సన్ ఆదేశించారు. అధికారుల బడ్జెట్ అంఛనా..కౌన్సిలర్ల ప్రతిపాదనఓ తెరపైకి రాకపోవడంతో కాంట్రాక్టు కార్మికులను తీసుకుంటారా.. లేక వాయిదా..అన్న సంగతి మాత్రం అందరిలో నెలకొంది. మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఎం.ఈ సత్యనారాయణ, హెల్త్ అధికారి సందీప్, అకౌంట్ అధికారి రవీంద్ర, డిఈలు రామ్మూర్తి, గోపినాథ్, రాజశేఖర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామినగర్ సమస్యను పరిష్కరిస్తా–మంత్రి బీసీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ వల్ల అధిక వర్షాలు కురియడంతో కోవెలకుంట్లలోని స్వామినగర్ లోతట్టు ప్రాంతం కావడంతో నీరు నిలిచి ఇళ్ళల్లోకి వరద నీరు చేరడంతో కాలనీ వాసులను గురువారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. కాలనీలో అన్ని వీధుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పాటివర్షం వచ్చినా కాలనీలో అధికంగా నీరు నిల్వ ఉండటం వల్ల ప్రతిసారీ నష్టపోతున్నామని, సమస్యలను పరిష్కరించాలని కాలనీకి చెందిన మహిళలు మంత్రి బీసీ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన మంత్రి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్య, విద్యుత్ లైన్ల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి బీసీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలనీలోని శుద్ధ జల కేంద్రం సరిగ్గా పని చేయడం లేదని, మంచినీరు అందేలా చూడాలని మంత్రి దృష్టికి కాలనీవాసులు తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని ఇన్‌చార్జి ఈవో, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ రాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఇన్‌చార్జి తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, సీఐ హనుమంతనాయక్, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, టీడీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, మురళీకృష్ణ, శేఖర్, కంపమల్ల సుబ్బారెడ్డి, కలుగోట్ల అర్జున్‌రెడ్డి, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ఎస్సీ కాలనీలో రోడ్లను పరిశీలిస్తున్న మంత్రి బీసీ

# ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్తగా ఎర్రకోట రాజీవ్‌రెడ్డి..?

**★కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా బుట్టా..!!**
**★నేడు అధికారిక ప్రకటన వెలుబడే అవకాశాలు**
**★ఎర్రకోట శిబిరంలో ఆనందోత్సవం**



జగన్మోహన్‌రెడ్డిని కలిసిన ఎర్రకోట , బుట్టా కుటుంబాలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్తగా ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవడు ఎర్రకోట రాజీవ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు పార్టీ కేంద్రకార్యలయం నుండి సమాచారం.. ఈ నేపద్యంలోనే మాజీ ఎంపి బుట్టారేణుకను కర్నూలు పార్లమెంట్ ఇంచార్జ్‌గా మరోమారు నియమించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాట్టు అని తెలిసింది. పార్టీ నుండి స్పష్టమైన ఆదేశాలు నేడు వెలుబడనున్నట్లు పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. గురువారం మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, తనయుడు, ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, మనవడు ఎర్రకోట రాజీవ్‌రెడ్డిలతో పాటు బుట్టారేణుక, బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్ , వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్‌రెడ్డి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో సమావేశం అయ్యారు. అనేపద్యంలోనే ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వమకర్తగా ఎర్రకోట కుటుంబం పట్టుపట్టినటుతెలుస్తుంది. ఇదే సమయంలో బుట్టారేణుక కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్తగా ఉండే ఆలోచనలతోనే ఇరు కుటుంబాల మధ్య చర్చలు సపలీకృతం అయ్యాయనేది విశ్వసనీయ బోగట్టా.. ఎర్రకోట రాజీవ్‌రెడ్డికి ఇంచార్జ్ బాద్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎర్రకోట అభిమానుల్లో అనందం పెల్లుబూకింది.. ఎమ్మిగనూరు సోమప్ప కూడలిలో పెద్ద ఎత్తున బాణసంచాను పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. వైకాపా పార్టీ అవిర్భావం నుండి ఎర్రకోట కుటుంబం వైఎస్ఆర్ కుటుంబానికి వెన్నంటి ఉన్నారు. 86 ఏళ్ల వయస్సులో కూడా మాజీ ఎమ్మెల్యే ఎమ్మిగనూరులో చురుకైన రాజకీయాలు చేపడుతున్నారు. తనయుడు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డికి కాకుండా సమన్వయ కర్తగా కాకుండా మనవడు రాజీవ్ రెడ్డిని రాజకీయాల్లో అరంగ్రేటం చెయ్యడం కొసమెరుపు. ఇదిలా ఉండగా 2014 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపు అందుకున్న బుట్టా రేణుకకు మరోమారు ఎంపి స్థానంలో కర్నూలు ప్రజలు నిలుపుతారని జగనన్న మదిలో ఉన్న ఆలోచనతో ఇలా మార్పులు జరగబోతున్నాయని తెలుస్తుంది.

# మాక్ అసెంబ్లీకి మోడల్ స్కూల్ విద్యార్థిని

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో విద్యా శాఖ మంత్రి ఆధ్వర్యంలో నవంబరు నెలలో నిర్వహించే మాక్ అసెంబ్లీకి మోడల్ స్కూల్ విద్యార్థిని నహీదా సమరిన్ పాల్గొనే అవకాశం లభించిందని ఎంఈఓ ఓంకార్ యాదవ్ తెలిపారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరులో నిర్వహించిన క్విజ్ పోటీలలో ఓర్వకల్లు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నహిదా సమరిన్ క్విజ్‌లో గెలుపొందిందని మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక కావడం ఆనందంగా ఉందని విద్యార్థినీకిపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# తుఫాన్ పంట నష్టంపై క్షేత్రస్థాయిలో బీజేపీ శ్రేణులు

**– జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**



**నంద్యాల , మేజర్‌న్యూస్ బ్యూరో :** మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టంపై బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని బీజేపీ జిల్లా, మండల, గ్రామ నాయకులతో పాటు సీనియర్ నాయకులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తారని తెలిపారు. పంట నష్టంతో పాటు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కాలువలు, చెరువులు, కుంటలను పరిశీలిస్తారని అన్నారు. బీజేపీ నివేదికను రూపొందించి రాష్ట్ర నాయకత్వానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం పంట నష్ట పరిహారం బాధిత రైతులకు అందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కశెట్టి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జేసీ



దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జేసీ కార్తీక్

**రుద్రవరం, దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రుద్రవరం మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను గురువారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పరిశీలించారు ఈ సందర్భంగా జేసీ కే బి కార్తీక్ మాట్లాడుతూ పంటనష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలనీ వ్యవసాయ అధికారులకు ఆదేశించారు ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయాధికారి ద్వారా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇనపర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ లో నమోదు చేయించుకోవాలని సూచించారు ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించకూడదు అని పంటనష్టం అంచనాలను 100%కచ్చితంగా ఉండేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు నంద్యాల జిల్లాలోని ప్రతిమండలంలోవ్యవసాయాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంటనష్టం అంచనాలను రేపటిలోగా పూర్తి చేసి నివేదికలను జిల్లా ఉన్నతధికారులకు పంపాలన్నారు పంటనష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పక్కడబందిగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలనీ ఆదేదించారు. ఈ క్రాఫ్ బుకింగ్ ద్వారా పంటనష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డు లు పరిశీలించి పంటనష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలనీ మొంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది అని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు పంటనష్టం అంచనాలను సేకరణకు సంబందించిన తగు సూచనలు అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తహసీల్దార్ ధోని ఆల్ ఫ్రెడ్, వ్యవసాయ అధికారులు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి

**:– నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి టీజీ భరత్**



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి టీజీ భరత్, కమీషనర్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమీషనర్ విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నగా, ఇరుకుగా ఉన్నందున పరిపాలన సౌకర్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రూ.28కోట్లతో, 3.12ఎకరాలలో మూడు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నామని, 50శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇటీవలే తొలి బిల్లులు మంజూరు చేయించానని ఇక పనులలో ఆలస్యం జరుగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు. కమీషనర్ విశ్వనాథ్ మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత కార్యాలయం లేనందువల్ల నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సౌకర్యం దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను నాణ్యతతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ కాసీం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పిల్ల సంచరిస్తుందని ప్రజలు ఆందోళన



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాలకొల్లు గ్రామంలో చిరుత పిల్ల సంచరిస్తుందని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాలకొలను గ్రామానికి చెందిన ఎల్లయ్య అనే రైతు ఉదయాన్నే తన పొలానికి వెళుతుండగా చిరుత పులి పిల్ల కనిపించిందని ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ అధికారులు వచ్చి పరిశీలించి భయపడొద్దని పులి పిల్ల కాదని, పులిముద్రలు కాదని అధికారులు తెలిపారని కానీ తమ కళ్లతో చూసాము పులి పిల్ల అని అంటూ గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల్లో ఉన్న భయాల్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# Previovs Paper
# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-2

(గత సంచిక తరువాయి)

**87. జన్యుపరంగా మార్పు చెందిన (జీఎమ్) పంటలకు సంబంధించిన ప్రాథమిక పర్యావరణ ఆందోళన ఏమిటి?**

1. జీఎమ్ కాని పంటలతో పర-పరాగసంపర్కం
2. పురుగుమందుల వాడకం తగ్గడం
3. దిగుబడి పెరగడం
4. నేల క్షీణత

**88. భారతదేశంలో జన్యుపరంగా మార్పు చెందిన జీవులను (జీఎమ్ఓలు) ఏ సంస్థ నియంత్రిస్తుంది?**

1. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌యస్‌యస్ఏఐ)
2. జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (జీఇఎసి)
3. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి)
4. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్)

**89. క్రింది వాటిలో వ్యవసాయంలో ఉపయోగించే పర్యావరణ అనుకూల సాంకేతికతకు ఏది ఉదాహరణ?**

1. జన్యుపరంగా మార్పు చెందిన పంటలు
2. సేంద్రీయ వ్యవసాయం
3. పురుగుమందుల పిచికారీ
4. రసాయన ఎరువులు

**90. పర్యావరణంపై సాంప్రదాయ వ్యవసాయం యొక్క ప్రభావాన్ని (ముఖ్యంగా నీటికొరత ఉన్న ప్రాంతాల్లో) తగ్గించగల సాంకేతికత ఏది?**

1. బిందు సేద్యం
2. రసాయన పురుగుమందులు
3. వరద నీటి పారుదల
4. ఏటా ఒకే పంటను ఒకే భూమిలో పండించుట (మోనోక్రాపింగ్)

**91. బయోరెమిడియేషన్ యొక్క ప్రాథమిక వినియోగం దేనికి?**

1. వాయు కాలుష్యం
2. నేల కాలుష్యం
3. శబ్ద కాలుష్యం
4. నీటిద్వారా వచ్చే వ్యాధులు

**92. చమురు చిందటాలను శుద్ధి చేయడానికి క్రింది వాటిలో ఏ బయో రెమిడియేషన్ పద్ధతిని ఉపయోగిస్తారు?**

1. ఫైటో రెమిడియేషన్
2. బయో అగ్మెంటేషన్
3. బయో వెంటింగ్
4. మైకో రెమిడియేషన్

**93. వ్యర్థ రకాన్ని దాని సరైన తొలగించే పద్ధతితో సరిపోల్చండి.**

| వ్యర్థ రకం | తొలగించే (డిస్పోజల్) పద్ధతి |
|---|---|
| ఎ. సేంద్రీయ వ్యర్థాలు | 1. దహనం |
| బి. ఈ-వేస్ట్ | 2. పదార్ధములను కప్పి ఎరువు తయారు చేయుట (కంపోస్టింగ్) |
| సి. ప్రమాదకర వ్యర్థాలు | 3. వ్యర్థాలను గుంటలలో పూడ్చటం (ల్యాండ్ ఫిల్లింగ్) |
| డి. పగిలిన గాజు ముక్కలు | 4. పునర్ వినియోగం (రీసైక్లింగ్) |

కోడ్‌లు :

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-2, బి-4, సి-3, డి-1
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**94. వ్యర్థాలను పారవేసే పద్ధతిని దాని లాభాలు లేదా నష్టాలతో సరిపోల్చండి?**

| పారవేయు (డిస్పోజల్) పద్ధతి | లాభాలు/నష్టాలు |
|---|---|
| ఎ. ల్యాండ్ ఫిల్లింగ్ | 1. తక్కువధర, కానీ దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. |
| బి. దహనం | 2. వ్యర్థాల పరిమాణాన్ని తగ్గిస్తుంది, కానీ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. |
| సి. కంపోస్టింగ్ | 3. బయోగ్యాస్ వంటి ఉపయోగకరమైన ఉప ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది, కానీ భూమి అవసరం. |
| డి. రీసైక్లింగ్ | 4. వనరులను సంరక్షిస్తుంది, కానీ మౌలిక సదుపాయాలు అవసరం. |

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-2, సి-1, డి-3



**95. ఘన వ్యర్థ నిర్వహణలో (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) సున్నా వ్యర్థాల విధానాన్ని (జీరో వేస్ట్ కాన్సెప్ట్) అనుసరించినందుకు గాను ఏ భారతీయ నగరం గుర్తింపు పొందింది?**

1. ముంబై
2. ఢిల్లీ
3. పూణె
4. ఇండోర్

**96. క్రింది వాటిలో ప్రపంచ వాతావరణ మార్పు (గ్లోబల్ క్లైమేట్ చేంజ్) యొక్క టిప్పింగ్ పాయింట్ ఏది?**

1. ఆర్కిటిక్ మంచు నష్టం
2. కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపు
3. పెరిగిన అటవీ నిర్మూలన
4. సౌర వికిరణంలో తగ్గుదల.

**97. ఓజోన్ రంధ్రం ప్రధానంగా దీని విడుదల వలన ఏర్పడుతుంది?**

1. కార్బన్ డయాక్సైడ్
2. క్లోరోఫ్లోరో కార్బన్‌లు (సిఎఫ్‌సిలు)
3. నైట్రస్ ఆక్సైడ్
4. మీథేన్

**98. ఏ అంతర్జాతీయ ఒప్పందం వాతావరణ మార్పులను ఎదుర్కొవటానికి గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించటంపై దృష్టి సారించదు?**

1. మాంట్రియల్ ప్రోటోకాల్
2. క్యోటో ప్రోటోకాల్
3. పారిస్ ఒప్పందం
4. బాసెల్ కన్వెన్షన్

**99. వాతావరణ మార్పులపై భారతదేశం యొక్క జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) వీటిని పరిష్కరించటం లక్ష్యంగా పెట్టుకుంది?**

1. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు మాత్రమే
2. వాతావరణ మార్పుల కోసం ఉపశమన మరియు అనుసరణ వ్యూహాలు
3. జీవవైవిధ్య పరిరక్షణ
4. వాయు కాలుష్య నియంత్రణ

**100. బ్లాక్ కార్బన్ యొక్క ఏ ముఖ్య లక్షణం గ్లోబల్ వార్మింగ్‌ను వేగవంతం చేస్తుంది?**

1. ఇది ఒక రకమైన మీథేన్
2. ఇది అసంపూర్ణ దహనం ద్వారా ఉత్పత్తి చేయబడిన స్వల్పకాలిక కాలుష్యం
3. ఇది సిఎఫ్‌సిల ద్వారావిడుదల చేయబడుతుంది.
4. ఇది నేరుగా ఓజోన్ పొరను క్షీణింపజేస్తుంది.

**101. పారిస్ ఒప్పందం ద్వారా నిర్దేశించబడిన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలకు క్రింది దేశాల్లో ఏది(వి) చట్టబద్ధంగా కట్టుబడి ఉంది (ఉన్నాయి)?**

1. యునైటెడ్ స్టేట్స్ మరియు చైనా
2. భారతదేశం
3. యూరోపియన్ యూనియన్
4. వీటిలో ఏవీ లేవు.

**102. వాతావరణ మార్పులపై భారతదేశ జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) లో ఎన్ని ప్రధాన నియోగములు (మిషన్లు) చేర్చబడ్డాయి?**

1. 5
2. 8
3. 12
4. 10

**103. ప్రజారోగ్యంలో భారతదేశం ఎదుర్కొంటున్న ద్వంద్వ భారం ఏమిటి?**

1. అంటు మరియు సంక్రమించని (నాన్-కమ్యూనికేబుల్) వ్యాధుల పెరుగుదల రేట్లు.
2. అధిక భారం ఉన్న వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు.
3. బీమా మరియు ఆర్థిక అందుబాటు (యాక్సెస్) లేకపోవడం.
4. ఊబకాయం మరియు పోషకాహార లోపం రెండిటి యొక్క అధిక రేట్లు.

**104. సుస్థిర అభివృద్ధి భావన మొదట ఏ నివేదిక ద్వారా ప్రాచుర్యం పొందింది?**

1. యుఎన్‌డిపి నివేదిక 1992
2. ప్రపంచ బ్యాంకు నివేదిక 1985
3. బ్రంట్ ల్యాండ్ కమిషన్ నివేదిక 1987
4. రియో డిక్లరేషన్ 1992

**105. సుస్థిర అభివృద్ధి యొక్క కీలక లక్ష్యం ఏమిటి?**

1. పర్యావరణ ప్రభావాల పట్ల ఎలాంటి పట్టింపులేని ఆర్థిక వృద్ధి
2. సామాజిక సమానత్వం, ఆర్థిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు భరోసా
3. ప్రపంచ జనాభా పెరుగుదలను పరిమితం చేయడం.
4. అన్నిటికంటే పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం.

**106. క్రింది వాటిలో ఏది సుస్థిరత యొక్క మూడు స్తంభాలలో ఒకటి కాదు?**

1. పర్యావరణ సుస్థిరత
2. ఆర్థిక సుస్థిరత
3. సామాజిక సుస్థిరత
4. రాజకీయ సుస్థిరత

**107. ఐక్యరాజ్యసమితి ఎన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (యస్‌డిజిలు) ఏర్పాటు చేసింది?**

1. 17
2. 10
3. 12
4. 20

**108. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌తో సంబంధం లేని విషయం**

1. ఆరోగ్యమిత్ర
2. ఆరోగ్య ఐడి
3. సాండ్ బాక్స్
4. ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ

**109. వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు (సర్క్యులర్ ఎకానమీ) సంబంధించి క్రింది వాటిలో ఏది నిజం?**

1. ఇది శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం పై దృష్టి పెడుతుంది.
2. ఇది వ్యర్థాలను తగ్గించడానికి పదార్థాల పునర్ వాడకం, పునర్వినియోగం (రీసైక్లింగ్) మరియు మరమ్మత్తులను పోత్సహిస్తుంది.
3. ఇది సరళ రేఖామార్గ (లీనియర్) ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.
4. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపైనే ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.

**110. ఏ ప్రపంచ శిఖరాగ్ర సమావేశం (గ్లోబల్ సమ్మిట్) అజెండా (కార్యక్రమ పట్టిక) 21 మరియు రియో డిక్లరేషన్ (రియో ప్రకటన) ఆమోదించడానికి దారి తీసింది?**

1. క్యోటో ప్రోటోకాల్
2. ఎర్త్ సమ్మిట్ 1992
3. యుఎన్ క్లైమెట్ ఛేంజ్ కాన్ఫరెన్స్ 2015
4. వరల్డ్ హెల్త్ అసెంబ్లీ 2000

**111. భారతదేశంలో క్రింది వాటిలో ఏ ప్రజారోగ్య ప్రచారాన్ని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించారు?**

1. స్వచ్ఛ భారత్ అభియాన్
2. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన
3. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం
4. మిషన్ ఇంద్రధనుస్

**112. ఆయుష్మాన్ భారత్ ప్రాథమికంగా ఏ వర్గానికి ఆరోగ్య సంరక్షణను అందించటం లక్ష్యంగా పెట్టుకుంది?**

1. పట్టణ మధ్య తరగతి కుటుంబాలు
2. గ్రామీణ మరియు పేద జనాభా
3. వయో వృద్ధులు (సీనియర్ సిటిజన్లు)
4. ప్రభుత్వంతో సంబంధం లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు (ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లు)

**జవాబులు :**

87)1, 88)2, 89)2, 90)1, 91)2, 92)2, 93)1, 94)3, 95)4, 96)1, 97)2, 98)4, 99)2, 100)2, 101)4, 102)2, 103)4, 104)3, 105)2, 106)4, 107)1, 108)1, 109)2, 110)2, 111)1, 112)2

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

# ధన్‌ఖడ్ రాజీనామా

**14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి 21-07-2025న రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నా ఆయన పదవి నుంచీ వైదొలగటం సంచలనం సృష్టించింది. రాజ్యసభ చైర్మన్ కూడా ఐన ఉపరాష్ట్రపతి తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయటం స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి. ఈ వివరాలు తెలుసుకుందాం...**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 21-07-2025న రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించుతున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

**స్వతంత్ర భారత చరిత్రలో మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడో వారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ షెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు.

- రాజ్యాంగంలోని 67(ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు.
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యాంగంలోని అర్టికల్ 68వ నింబంధన ప్రకారం ఉపరాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఇతర కారణాల వలన ఖాళీ అయిన వెంటనే ఎన్నికలు జరగాల్సి ఉంది.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు మిగిలిన కాలానికి కాకుండ ఐదేళ్ల వరకు పదవీలో ఉంటారు.
- ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

**భారత ఉపరాష్ట్రపతి– రాజ్యాంగ నిబంధనలు**

- **ఆర్టికల్ 63** – భారత ఉపరాష్ట్రపతి ఉంటారు
- **ఆర్టికల్ 64** – ఉపరాష్ట్రపతి మరే ఇతర వేతనంతో కూడిన పదవిని నిర్వహించరాదు మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ యొక్క వాస్తవిక చైర్మన్ గా పనిచేస్తారు.
- **ఆర్టికల్ 65** – కార్యాలయంలో స్వల్ప ఖాళీలు ఉన్నప్పుడు లేదా లేదా రాష్ట్రపతి లేనప్పుడు, ఉపరాష్ట్రపతి తన కోసం భర్తీ చేస్తారు
- **ఆర్టికల్ 66** – పార్లమెంటు ఉభయ సభల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి ప్రతినిధుల సభలో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ పనిచేయడానికి అనుమతి లేదు.
- **ఆర్టికల్ 67** – నియమితులైన నాటి నుంచి ఉపరాష్ట్రపతి పదవిలో అయిదేళ్ల పాటు ఉండాలి.
- **ఆర్టికల్ 68** – పదవీకాలం ముగియకముందే ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటింగ్ నిర్వహించాలి.
- ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా లేదా తొలగింపుతో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి.
- **ఆర్టికల్ 69**– ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి ముందు లేదా ఆ హోదాలో తాను నామినేట్ చేసిన వ్యక్తి ముందు ప్రమాణం చేయాలి.
- **ఆర్టికల్ 70**– ఇతర అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తారు.

**ఉపాధ్యక్షుడి గురించి వివరాలు**

- దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగగా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాథక్, మహ్మద్ హిదాయుతుల్లా, శంకర్ దయాళ్ శర్మ,
- అత్యధిక కాలం పనిచేసిన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ – 10 సంవత్సరాలు




- రెండు సార్లు రాష్ట్రపతులుగా పనిచేసినది సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మమద్ అన్సారీ
- అతి తక్కువ కాలం పనిచేసిన రాష్ట్రపతి వివిగిరి 1 సంవత్సరం 355 రోజులు
- తొలి దళిత ఉపరాష్ట్రపతి కెఆర్.నారాయణన్
- ఉపరాష్ట్రపదవి నిర్వహించి రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన ఏకైక వ్యక్తి భైరాన్ సింగ్ షెకావత్
- పదవికి తొలి సారిగా రాజీనామ చేసిన ఉపరాష్ట్రపతి – వి.వి.గిరి
- ఉపరాష్ట్రపతి పదవికి పదవీకాలంలో రాజీనామా చేసినది– వి.వి.గిరి, భైరాన్ సింగ్ షెకావత్, జగదీప్ ధన్‌ఖడ్

**ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతులుగా పనిచేసిన వారు**

సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్.

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్
- పదవీకాలంలో మరణించిన ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యసభలో నామినెటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం**

- పార్లమెంట్ ఉభయసభలో సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు.
- లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులున్నారు. పశ్చిమ బెంగాల్ లోని బసీర్ హాట్ సీటు ఖాళీగా ఉన్నది.
- రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**పార్లమెంట్ సభ్యుల వివరాలు**

లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 543. రాజ్యసభలో గరిష్టంగా 250 మంది సభ్యులు ఉంటారు, కానీ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. వీరిలో 233 మంది రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మరియు 12 మంది రాష్ట్రపతి నామినేట్ చేయబడతారు.

- లోక్‌సభలో గరిష్ట బలం– 550 (రాష్ట్రాల నుండి 530, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20)
- ఎన్నుకోబడిన సభ్యులు 543

**రాజ్యసభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 133, ఇండియా కూటమి 78, ఇతరులు 29, ఖాళీలు 5

**లోక్‌సభలో సభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 293, ఇండియా కూటమి 234, ఇతరులు 15, ఖాళీలు 1
- నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయ సభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. అంటే నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి ఎన్నిక లాంఛనమే.

## ఉపరాష్ట్రపతులుగా పనిచేసిన వ్యక్తుల వివరాలు

| ఉపరాష్ట్రపతి | రాష్ట్రం | పదవీకాలం | పోటీ అభ్యర్థి |
|---|---|---|---|
| 1. సర్వేపల్లి రాధాకృష్ణన్ | తమిళనాడు | 1952-1962 | ఏకగ్రీవం |
| 2. జాకీర్ హుస్సేన్ | ఆంధ్రప్రదేశ్ | 1962-1967 | ఎన్.సి.సమంత్సిన్హార్ |
| 3. వివి.గిరి | ఒడిశా | 1967-1969 | మహ్మమద్ హబీబ్ |
| 4. గోపాల్ స్వరూప్ పాథక్ | ఉత్తర ప్రదేశ్ | 1969-1974 | ఏకగ్రీవం |
| 5. బి.డి.జెట | కర్ణాటక | 1974-1979 | నిరల్ ఎనెమ్ హోరో |
| 6. మహ్మమద్ హిదాయితుల్లా | మధ్యప్రదేశ్ | 1979-1984 | ఏకగ్రీవం |
| 7. రామస్వామి వెంకట్రామఽ | తమిళనాడు | 1984-1987 | బిసి కాంబ్లే |
| 8. శంకర్ దయాళ్ శర్మ | మధ్యప్రదేశ్ | 1987-1992 | ఏకగ్రీవం |
| 9. కె.ఆర్.నారాయణన్ | కేరళ | 1992-1997 | కాకా జోగీందర్ సింగ్ |
| 10. కృష్ణకాంత్ | పంజాబ్ | 1997-2022 | సుర్జీత్‌సింగ్ బర్నాల్ |
| 11. భైరోన్ సింగ్ షెకావత్ | రాజస్థాన్ | 2002-2007 | సుశీల్ కుమార్ సిండే |
| 12. మహ్మద్ అన్సారీ | పశ్చిమబెంగాల్ | 2007-2012 | నజ్మా హెప్తుల్లా |
| మహ్మద్ అన్సారీ | | 2012-2017 | జశ్వంత్ సింగ్ |
| 13. వెంకయ్య నాయుడు | ఆంధ్రప్రధేశ్ | 2017-2022 | గోపాల కృష్ణ గాంధీ |
| 14. జగదీప్ ధన్‌ఖడ్ | రాజస్థాన్ | 2022-2025 | మార్గరెట్ అల్వా |

### జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ ప్రస్థానం

- **జననం** : మే18,1951న రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని కితానా గ్రామంలో హిందూ రాజస్థానీ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోకల్‌చంద్, కేసరీ దేవి.
- 1979లో రాజస్థాన్‌హైకోర్టులో లాయర్‌గా చేరిక
- 9వ లోక్‌సభ సభ్యుడిగా 1989–91 ఎన్నిక
- 1989లో జనతాదళ్ ఎంపిగా ఎన్నిక
- చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రిగా పని చేశారు.(1990–91)
- రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (1993–98) కు అజ్మీర్ కిషన్‌ఘడ్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నిక.
- 2003లో బిజెపీలో చేరిక
- 2019–22 పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియామకం.



అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ,
సూర్యాపేట (జిల్లా),
99487 50605


### శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డు

ప్రతిష్టాత్మక శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డును 2025 సంవత్సరానికి ప్రముఖ కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జులై 22న దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఈ అవార్డును సాహిత్యరంగంలో విశేష సేవలు అందించిన కవులకు, రచయితలకు ప్రధానం చేస్తారు.


For Daily Current Affairs
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మంత్రి బి.సి

**సంజామలమేజర్,న్యూస్‌:** మొంథా తుఫాన్ ధాటికి చేతికొచ్చిన పంటలు దక్కకుండా పోయాయి పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని సంజామల, ముదిగేడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. సంజామలలో ఆర్.అండ్.బి రోడ్లు సంజామల మెయిన్ రోడ్డును అభివృద్ధి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం ముదిగేడు ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోనికి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు చేరాయి ఈ నేపథ్యంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి గురువారం పాఠశాలను పరిశీలించి త్వరలో నూతన భవనాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూడాలని తహశీల్దార్, ఎంపిడిఒ, ఆర్.అండ్.బి అధికారులను





ఆదేశించారు. అలాగే ముదిగేడులో విద్యుత్ లైట్లు, డ్రైనేజి సమస్యలపై స్థానిక ఈ.ఒ మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. మొంథా తుఫాన్ ధాటికి 6820 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారన్నారు. ఇంతకు మించి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోందని ఈ వారంలో పంట నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి నివేదించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో రహదారులు అక్కడక్కడ దెబ్బతిన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్.అండ్.బి అధికారులు దెబ్బతిన్న రోడ్ల వివరాలను నివేదించాలని ఆదేశించారు. పంట నమోదు చేయించుకోని దెబ్బతిన్న ప్రతి పంటకు పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి, హౌసింగ్ డి.ఈ కృష్ణా రెడ్డి, ఎ.డి సుధాకర్, పసుపల మహమ్మద్, మద్దిలేటి, విశ్వనాథ రెడ్డి, శివరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చవ్వా రామపుల్లయ్య, తలారి నరేష్, బారే ఇమామ్, మూసాని చంద్రశేఖర్ రెడ్డి, విష్ణుశేఖర్ రెడ్డి, ఆల్వకొండ బాష తదితరులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంటలు వరదనీటి పాలు

**– రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్**

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా మండలంలో భారీ వర్షాలు కురిశాయి. కుందూనది ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురువడంతో గురువారం ఉదయానికి కుందూనది ఉగ్రరూపం దాల్చింది. ఉయ్యాలవాడ – రూపనగుడి మధ్య ఉన్న వంతెనపై రెండు అడుగులకుపైగా వరద నీరు చేరింది. దీంతో అన్ని గ్రామాలకు రాకపోకలు స్థంబించిపోయాయి. వెలుగోడు రిజర్వాయర్ నుంచి 16 వేల క్యూసెక్కులకుపైగా నీరు వదలడంతో అధిక మొత్తంలో నదిలోకి నీరు చేరింది. అన్ని వంతెనల వద్ద ఉయ్యాలవాడ పోలీసులు తహసీల్దార్ ఆధ్వర్యంలో నదీ పరిసరాలలోకి ఎవరూ రాకుండా కాపలా ఏర్పాటు చేశారు. వేలాది ఎకరాలలో సాగు చేసిన పంట పొలాలు వాగులు, వంకలను



నీట మునిగిన పంటను చూపిస్తున్న మహిళా రైతు

తలపిస్తున్నాయి. సాగు చేసిన పంటలు వరద పాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. హరివరం, అల్లూరు, సుద్దమల్ల, రూపనగుడి, తదితర నదీ పరివాహక గ్రామాల్లో నదీ తీరం వెంట సాగు చేసిన వరి, కంది, సీడు పత్తి, మిరప పంటలు ముంపునకు గురయ్యాయి. ఈ కారణంగా మొక్కలు కుళ్లిపోయి ధాన్యం రంగు మారే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో మండలంలో 795 హెక్టార్లల్లో వరి పంట సాగు చేయగా ప్రస్తుతం పొట్ట దశలో ఉంది. అలాగే పత్తి 120 హెక్టార్లు, కంది 176 హెక్టార్లు, మొక్కజొన్న 628 హెక్టార్లు, మిరప 108 హెక్టార్లు, మినుము 85 హెక్టార్లల్లో పంటలు సాగు చేశారు. ఈ పంటలు చాలా మటుకు నీటి ముంపునకు గురయ్యాయి. వరద నీరు తగ్గిన వెంటనే వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటించి పంటనష్టం అంచనా వేయాలని మండల రైతులు కోరుతున్నారు.

# యువకుడిపై ఫోక్సోకేసు నమోదు..14 రోజులు రిమాండ్

**మిడుతూరు,మేజర్ న్యూస్:** మిడుతూరు మండలకేంద్రంలోప్రేమపేరిటబాలికను మోసం చేసిన ఘటన మిడుతూరు గ్రామా నికి చెందిన బోయ నాగచరణ్ తేజ(20) పై మిడుతూరు పోలీసులు గురువారం పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాగ చరణ్ తేజ ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల అమ్మాయితో గ్రామంలోనే కాలేజీకి వెళ్లే సమయంలోపరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని ఆ బాలికను నమ్మించి మోసం చేశాడు.బాలిక ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం మిడుతూరు ఎస్సై సిహెచ్ ఓబులేష్ నాగ చరణ్ తేజపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కోర్టుకు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.



# బస్సు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

**ఆర్థిక సహాయం అందించిన వేమూరి ట్రావెల్స్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు గ్రామ సమీపంలో ఈ నెల 24న జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనలో మరణించిన, గాయపడిన వారికి వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్య రూ.40లక్షలు ఆర్థిక సహాయం అందచేశారు. గురువారం



చెక్కును అందచేస్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం

ఉదయం కలెక్టర్ చాంబర్‌లో వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఏ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జెసి నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డిల సమక్షంలో చెక్కు రూపంలో మంత్రి టీజీ భరత్‌కు అందచేశారు. బస్సు ప్రమాద దుర్ఘటనలో మరణించిన వారికి రూ.2లక్షలు చొప్పున 17మంది పెద్దవారు, ఇద్దరు చిన్న పిల్లలు మొత్తం 19మందికి రూ.38లక్షలు, తీవ్రంగా గాయపడిన నలుగురికి రూ.50వేలు చొప్పున రూ.2లక్షలు మొత్తం రూ.40లక్షల చెక్కును అందచేశారు.

# మ్యాట్రిమోనియల్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**:– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో వివాహ సంబంధిత వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్, సోషల్ మీడియా వేదికల ద్వారా పెరుగుతున్న మ్యాట్రిమోనియల్ మోసాలు కర్నూలు పోలీసుల దృష్టికి వచ్చాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రేమ, పెళ్లి పేరుతో వ్యక్తిగత, ఆర్థిక సమాచారం పొందే నేరగాళ్లు అమాయకుల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ తరహా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.



మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# 884.70 అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం

**-ఇన్ ఫ్లో 53,823 క్యూసెక్కులు -అవుట్ ఫ్లో 62,252 క్యూసెక్కులు**

**-డ్యాం నీటిమట్టం 885 అడుగులకు చేరుకొని వరద ప్రవాహం పెరిగితే గేట్లు ఎత్తివేత..?**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల,హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 53,823 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది.జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.70 అడుగులకు చేరింది.డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవటంతో పాటు వరద ప్రవాహం పెరిగితే డ్యాం గేట్లను తెరిచి నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.ఈ మేరకుబుధవారం మత్స్యకారులను అలర్ట్ చేస్తూ డ్యాం వద్ద సైరన్ మోగించారు.కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 62,532 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు.ప్రస్తుతం జలాశయంలో 213.8824 టీఎంసిల నీరు నిల్వగా ఉంది. కాగా బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ ఎన్ఎస్ఎస్‌కు 1,984 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో గడిచిన 24 గంటల వ్యవధిలో 56,739 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 25.795 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.



# చెరువులను తలపిస్తున్న గ్రామాలు–విలవిలలాడుతున్న ప్రజలు

- **ఒకగేటు ద్వారా విఆర్ఎస్పి నుంచి నీటి విడుదల**
- **మల్లెలమ్మ చెరువు గండి పూడ్చిన గ్రామస్తులు**
- **రెండవ రోజు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**
- **ముంపు గ్రామాల్లో పర్యటించిన తహశీల్దార్,పోలీసు అధికారులు**
- **ముంపు బాధితుల సహాయక చర్యలు రెవెన్యూ, పోలీసు శాఖలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావం తగ్గినప్పటికి తుఫాను ప్రభావం వల్ల వాగులు , వంకలు పొంగిపోర్లడంతో గ్రామాల్లో ఇప్పటికి నీరు నిండుగా ఉండి చెరువులను తలపిస్తున్నాయి. మొంథా తుఫాను కారణంగా ఆత్మకూరు ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో సిద్ధాపురం చెరువు, విఆర్ఎస్పి ప్రాజెక్టులతో పాటువడ్లరామాపురం చెరువులు నిండుకుండలా మారాయి. వరద నీరు పెరగడంతో విఆర్ఎస్పి నుంచి ఒక గేటు ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే వడ్లరామాపురం మల్లెలమ్మ చెరువుకు గండిపడడంతో వడ్లరామాపురం, కొట్టాలచెరువు, కురుకుంద గ్రామాలకు చెందిన నివాసాలతో పాటు పొలాలు నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయి. సిద్ధాపురం చెరువు అలుగు పొంగడంతో కర్నూలు– గుంటూరు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వడ్లరామాపురం గండిని గ్రామస్తులు పూడ్చివేశారు. అయినప్పటికిత నీరు తగ్గేందుకు ఇంకాస్త సమయం పడుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ప్రజలకు సూచనలిస్తు అప్రమత్తంగా చేస్తున్నారు. భవనాశివాగు, పీతురు వాగుల వద్ద నీటి ఉధృతి తగ్గక పోవడంతో రెండువ రోజు గురువారం కూడా వడ్లరామాపురం , కురుకుంద, కొట్టాలచెరువు, కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రెండవ రోజు కూడా పట్టణంతో పాటు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ రత్నరాధిక తన సిబ్బందితో , సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డిలో పోలీసు సిబ్బందితో కలిసి నిరంతరం ప్రజలకు సహాయక చర్యలు అందిస్తున్నారు. భవనాశి, సిద్ధాపురం అలుగు ప్రాంతాలను జెసిబి ద్వారా పర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు. వరద ఉధృతికి తగ్గకపోవడంతో రాకపోకలు ప్రజలు జరుపరాదని చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. అలాగే జెసిబి సహాయంతో కురుకుంద, వడ్లరామాపురం, కొట్టాలచెరువు గ్రామాల్లో పర్యటి ంచి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలని అదేశించడంతో పాటు బాధితులను పరామర్శించారు. అలాగే నీట మునిగిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ముంపు బాధితులతో పాటు రైతులకు పరిహారం అందేలా చేస్తామని చెబుతున్నారు. అలాగే మల్లెలమ్మ చెరువు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి గండిచిన పూడ్చిన దాన్ని పరిశీలించారు . ఇంకా ఎక్కడైన లీకేజ్ అవుతుందేమోనని పరిశీలించారు. ప్రజలు అధైర్యపడవద్దని నిరంతరం మీకు అందుబాటులో ఉండి సహాయ చర్యలు అందిస్తామని , అవసరమైతే తప్ప ఇంటి నుంచి బటయకు రావద్దని ఎలాంటి అవాంచనీయ సంఘుజనలు జరుకుండా ఉండాలంటే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.



గ్రామాల్లో పర్యటిస్తున్న తహశీల్దార్, సిఐ, ఎస్ఐ



మల్లెలమ్మ చెరువు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ రత్నరాధిక